10వతరగతి తెలుగు మోడల్‌పేపరు-1,వి.టి.వి.ఆచార్యులు,9394827025,2011-12

1. క్రింది పద్యములలో ఒకదానికి ప్రతిపదార్థముౖవ్రాయుము? -------------------------------- 4మా

1. కులిశ నిపాత దాహమున కొన్నినశింప బ్రచండవాయువుల్
బలువిడి వ్రేయపెల్లగిలిభగ్నములైచెడకొన్ని,వల్లువల్
బలియుటపీడితంబులయిపాడరగొన్ని,యశేష భూరుహా
వళులకుదీవ్రదు:ఖదశవచ్చె నెఱిన్దదరణ్యభూములన్

2. ఉరుతరపర్వతాగ్రముననుండి దృఢంబగురాతిమీద స
త్వరముగత్రెళ్ళికాయముహతంబుగ చేయుటమేలుగాలిమే
పరిదొర వాతకేలిడుటబాగు,హుతాశనమధ్యపాతమున్
వరమగు,చారుశీల గుణవర్జనమర్హముకాదుచూడగన్

2)కింది పద్యములలోఒకదానికి భావముౖవ్రాయుము? -----------------------------------------------2మా

3. వెండికొండపైమబ్బువిధము తోచి
చంద్రకేదారమునలేడిఛాయతిరిగి
ఆదిశేషునిపైవిష్ణువెశయనించి
చీకటులుకూర్చెనందమ్ముౖలోకమునకు

4. పశులకునొడ్డినవలయై
మసగినయవ్వానపశుసమాజమునెల్లన్
బసరగగొనియంతటబో
కసమస్తప్రాణిబాధకంబై పేర్చెన్

3)కింది పద్య సందర్భములలో ఒకదానికి సమాధానముౖవ్రాయుము. ------------------------------------ 2మా

5.విధి కృతము గడవనేరగలావె

6.వాళ్ళకువలలువేయడం చేతకాదు

కింది గద్య సందర్భములలో ఒకదానికి సమాధానముౖవ్రాయుము. ---------------------------------2మా

7.ఆయనసత్యకాలంవాడు,పరమ సాత్వికుడు.

8.పద్యంకమ్మచ్చులోతీ సినట్లు నడుస్తుంది.

కిందివానిలో ఒకపద్యమును పాదభంగములేకుండ పూరింపుము. ---------------------------------------2మా

9.ఎవరోమోక్షమునిచ్చువారలని---------------బుట్టిలేడెవ్వడున్

10.కానుగచెట్లనీడల----------------------విభావిభవాభిరామవై

కింది పద్య ప్రశ్నలలో రెండింటికి సమాధానముౖవ్రాయుము. -------------------------------------------- 4×2=8

11.గీతాంజలిద్వార కవిఅందించే సందేశం?

12.గాంధీమహాత్ముడు జాతికిచ్చిన సందేశం?

13.'ప్రకృతి లో ప్రతిదీఅందమైనదే'వివరించండి?

కింది గద్య ప్రశ్నలలో రెండింటికి సమాధానములువ్రాయుము. -------------------------------------------- 4×2=8

14.లక్ష్మీబాయి ఆత్మకథను వ్రాయుము?

15.అంబేద్కర్ పఠనాభిలాష-పుస్తకసేకరణాభిషలను వివరిచండి?

16.వదరుబోతు-సాక్షి వ్యాసాలతారతమ్యం?

కింది ప్రక్రియలలో ఒకదానిని గూర్చివ్రాయుము? ----------------------------------------2మా

17.ప్రబంధకవిత 18.వైజ్ఞానిక కల్పనావ్యాసం

# 10వతరగతి,తెలుగుబిట్ పేపరు--1,మార్కులు-20,

కిందిపద్య పాఠ్యాంశ కవులలో ఒకరిని గూర్చి వ్రాయుము?--------------------------------------------------------1మా

1.మెహజా బీన్ 2.పుట్టపర్తినారాయణాచార్యులు

కిందిగద్య పాఠ్యాంశ రచయితలలో ఒకరిని గూర్చి వ్రాయుము?----------------------------------------------------1మా

3.తాపీ ధర్మారావు 4.రాళ్ళపల్లిఅనంతకృష్ణ శర్మ

కిందిపద్య పాఠ్యాంశాలలో ఒకదానికి నేపథ్యం వ్రాయుము?--------------------------------------------------------1మా

5.ఓరుగల్లు 6.మాతృవేదన

కింది గద్య పాఠ్యాంశాలలో ఒకదానికి నేపథ్యం వ్రాయుము?------------------------------------------------------1మా

7.బొండు మల్లెలు 8.నావిషయం

కింది పాత్రలలో ఒకదానికి స్వభావము వ్రాయుము?--------------------------------------------------------------1మా

9.రిప్‌వాన్‌వింకిల్ 10.యువకుడు

కింది వానిలో ఒకదానికి పర్యాయపదాలు వ్రాయుము?------------------------------------------------------------1మా

11.కృద్ధము 12.సాత్త్వికుడు

కింది వానిలో ఒకదానికి వ్యుత్పత్త్యర్థము వ్రాయుము?-------------------------------------------------------------1మా

13.అనలుడు 14.పక్షి

కింది వానిలో ఒకదానికి అర్థము వ్రాయుము?-------------------------------------------------------------------1మా

15.ఛాతృడు 16.రచ్చ

కింది వానిలో ఒకదానికి నానార్థాలు వ్రాయుము?----------------------------------------------------------------1మా

17.పక్షము 18.ఉపేక్షించు

కింది వానిలో ఒక విగ్రహవాక్యాన్ని సమాసంగా వ్రాయుము?-----------------------------------------------------1మా

19.బ్రహ్మయొక్కముఖములు 20.ఐదైనరోజులు

కింది వానిలో ఒక సమాసానికి ఉదాహరణ వ్రాయుము?-----------------------------------------------------------1మా

21.ప్రథమాతత్పురుష 22.నైతత్పురుష

కింది వానిలో ఒక దానికి సంధి విడదీసి వ్రాయుము?------------------------------------------------------------1మా

23.భువనైక 24.ఘటికురాలు

కింది వానిలో ఒక దానికి సంధి కార్యము వ్రాయుము?----------------------------------------------------------1మా

25.చండీశ్వరి 26.చిన్నప్పుడు

కింది వానిలో ఒక దానికి వికృతి వ్రాయుము?-----------------------------------------------------------------1మా

27.కన్య 28.పుత్రుడు

కింది వానిలో ఒక దానికి ప్రకృతి వ్రాయుము?-----------------------------------------------------------------1మా

29.ఇంతి 30.అగ్గి

కింది పద్యపాదమునకు గురు,లఘువులుగుర్తించి,గణవిభజనచేయుము?-------------------------------------------1 మా

31. ఆకాశమ్మదిచీకటిల్లు శశితారార్కావళుల్ మిణ్గురుల్

కింది వానిలో ఒక పద్యానికి ఛందోలక్షణం వ్రాయుము?----------------------------------------------------------2మా

32.మత్తేభం 33.ఆటవెలది

కింది వానిలో ఒక పద్యపాదంలోని అలంకారమును గుర్తించి, వ్రాయుము?-----------------------------------------1.మా

34. ఇరులె కురులై ఝురులై పరుగులెత్తి,ఇరులెకరులై హరులై ఇంపునింపి

కింది వానిలో ఒక అలంకార లక్షణమును వ్రాయుము?---------------------------------------------1.మా

35.అర్థాంతరన్యాసము 36.రూపకము

# 10వతరగతి,తెలుగుపేపరు--2,2011--2012

## మొదటిభాగము

1) కిందిప్రశ్నలలో ఒకదానికి 15వాక్యాలకు మించకుండ సమాధానముృవ్రాయుము?-----------------------------5మా

1.పార్వతీశం నవల ఆధారంగ పారంవతీశం వ్యక్తిత్వం వివరించండి?

2.చెన్నపట్టణంలోపార్వతీశం అనుభవాలు?

2) కిందివాటిలో ఒక పాత్ర స్వభావమును 6వాక్యాలకు మించకుండ సమాధానము వ్రాయుము?------------------3మా

3.నిడదవోలు రైలు ష్టేషను గుమాస్తా.

4.చెన్నపట్టణం లోని బండివాడు.

3)కిందివాటిలో ఒక సన్నివేశంద్వార నీవు ఏమితెలుసుకున్నావో6వాక్యాలకు మించకుండ వ్రాయుము?----------------3మా

5.పార్వతీశం ఆడవాళ్ళపెట్టెలో ఎక్కిన సన్నివేశంద్వారనీవుఏమి గ్రహించావో వ్రాయుము.

6.లక్ష్మీ ప్రసన్నతగురించి నీవుఏమిగ్రహిచావో వ్రాయుము.

## రెండవభాగము

4) కింది సన్నివేశాలలో నీవుప్రత్యక్ష భాగస్వామివి అయితే ఏమిచేస్తావో6వాక్యాలకు మించకుండ వ్రాయుము?-----------3మా

7.చెన్నపట్టణం సత్రంలోపార్వతీశంస్థానంలో నీవుఉంటే ఏమిచేస్తావు?

8.ఆడవాళ్ళటోపి కొన్నపార్వతీశంస్థానంలో నీవుఉంటే ఏమిచేస్తావు?

5)కింది సంఘటనలలో ఒకదానిని ఆరువాక్యాలకు మించకుడ పూరించుము?-------------------------------------3మా

9.ఎక్కడెక్కడ దెబ్బలు తగిలాయోతరువాత చూసుకోవచ్చనిపార్వతీశంరైలెక్కాడు.------------------పార్వతీశం మొర్రో అన్నాడు.

10.పార్వతీశంస్నానంచెసి,పట్టుబట్ట కట్టుకుని-------------------------------------యథావిధిగపరిషించి,భోజనానికి కూర్చున్నాడు.

6) కింది వాటిలో ఒక అంశంపై 15 వాక్యాలకుమించకుండ వ్యాసంవ్రాయండి?---------------------------5మా

11.గ్రంథాలయాలు 12.ఇంటర్‌నెట్ లాభాలు-నష్టాలు 13.నీకునచ్చినకవి

7) కింది వాటిలో ఒక అంశంపై లేఖవ్రాయుము ?---------------------------------------------------5మా

14.మీపాఠశాలలో జరిగిన వార్షికోత్సవమును గూర్చి మిత్రునకులేఖ వ్రాయుము.

15.నీభవిష్య విద్యనుగూర్చి నీతండ్రికి లేఖవ్రాయుము.

16మీపాఠశాలలో సరియైనవసతులులేవు.దీనిపై మీపాఠశాలయాజమాన్యానికి లేఖవ్రాయుము.

8) కింది జాతీయాలలో మూడింటిని స్వంతవాక్యాలలో వ్రాయుము.---------------------------------------3మా

17.అట్టుడికినట్లు 18.ఆపాదమస్తకం 19.పుస్తకాలపురుగు 20.కళ్ళుకాయలుకాయు 21.కాలక్షేపం.

## 10వతరగతి,తెలుగుపేపరు--2,పార్ట్-బి

కింది గద్యభాగమును చదివి,కింద ఇచ్చిన ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము.------------------------------------4మా

కవిత్వానికి లేని కొత్తసమస్య ఇప్పుడుతలత్తింది.కవిత్వానికిఛందస్సు అవసరమా ?అనవసరమా? ఛందస్సుఅంటే గణ,యతి, ప్రాసలతోనిబధమైన పద్యనియమావళి.,అనిఅప్పకవీయమూ,తదితరగ్రంధాలలో ఉన్నది.నన్నయమొదలు తిరుపతి వెంకటకవుల వరకు పండితకవులు అనువదిచింది.భావకవులు గేయఛందస్సులను అనువదించినా,ఛందస్సులను తిరస్కరిచలేదు.

ప్రశ్నలు-

1.ఛందస్సు అనగా ఏమి?

2.గేయఛందస్సులను అనువదించినది ఎవరు?

3.ఇప్పుడు తలెత్తిన సమస్య ఏది?

4.ఆదికవి ఎవరు?

కింది పద్యమును చదివి,కింద ఇచ్చిన ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము.------------------------------------4మా

రాజుచేతికత్తి రక్తంబువర్షించు
సుకవిచేతికలము సుథలు కురియు
ఆతడేలగలడు యావత్ప్రపంచంబు
ఈతడేలగలుగు నిహము పరము

ప్రశ్నలు

5.రక్తాన్ని వర్షించేది ఏది?

6.సుథలుకురియునదేది?

7.యావత్ప్రపంచాన్ని పరిపాలించేది ఎవరు?

8.ఈపద్యానికి శీర్షిక నిర్ణయించుము?

క్రిందివాక్యాలను ఆధునిక వచనములోనికి మార్చుము.-----------------------------------------------------------2మా

9.ఇందయుండిన అగ్ని భయంబు సంశయ యుతంబు.

10.ఈపద్యమునుమరలచదివి,దళమును ఉంచుము.

క్రిందివాక్యాలలోక్రియను మార్చి వ్యతిరేకార్ధకవాక్యాన్నివ్రాయుము------------------------------------------------2మా

11.నేను బాగాచదవను.

12రాముడుఅడవులకు వెళ్ళెను.

క్రింది ప్రత్యక్ష కధనాన్ని పరోక్ష కధనంలోనికి మార్చుము?---------------------------------------------------2మా

13.''నేను శారదానికేతనంలో చేరాను''అని లక్ష్మీబాయి అన్నది.

క్రింది గీతగీసినమాటను ప్రధానంచేస్తూ వాక్యాన్ని తిరిగి వ్రాయండి?---------------------------------------------1మా

14.<u>**ఆపధర్మంగా**</u> చంద్రమతివేషం ధరిచవలసి వచ్చింది.

కింది కర్తరివాక్యాన్ని కర్మణివాక్యంగామార్చండి-------------------------------------------------------------------1మా

15.కవిత్రయం మహాభారతాన్ని అనువదించారు.

కిందిసామాన్యవాక్యాలను సంశ్లిష్ట వాక్యంగామార్చండి--------------------------------------------------------------1మా

16.అంబేద్కర్ లండన్ వెళ్ళాడు.అంబేద్కర్ పుస్తకాలు కొన్నాడు.

కిందిసామాన్యవాక్యాలను సంయుక్త వాక్యంగామార్చండి----------------------------------------------------------------1మా

17.రవి బాగాచదివాడు.రవి పరీక్షలో ఉత్తీర్ణ డైనాడు.

కింది జాతీయాలలో రెండింటిని వివరిచండి.--------------------------------------------------------------------------2మా

18పుస్తకాలపురుగు. 19.కళ్ళు కాయలుకాయు 20.వేలెత్తిచూపు.